నేడు ఉదయం తన ఓటు హక్కు నాదర్‌గూల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో వినియోగించుకోనున్న బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

- మహేశ్వరం, మనం న్యూస్






# మనం రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

గురువారం | 30 | నవంబర్ | 2023 | పేజీలు : 2


# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోండి

- మలక్‌పేట్‌లో ఈసారి భారీగా ఓటింగ్ శాతం పెరగాలి
- మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

మలక్‌పేట్, నవంబర్ 29 (మనం న్యూస్) : మలక్‌పేట్‌లో ఈ సారి రాష్ట్రంలోనే అత్యదిక శాతం ఓటింగ్ కావాలని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కను వినియోగించుకోవాలని కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఐదేళ్లకు ఒక సారి ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి మన ప్రాంతాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారిని ఎంచుకోవాలని సూచించారు. భయం విడండి, పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మీ కోసం పోలీసులు ఉన్నారు... ధైర్యంగా బయటకు వచ్చి ఓటు వేయాలని అక్బర్ విన్నవించారు. ప్రజా స్వామ్యములో ఓటుకు ఉన్న ప్రాధాన్యత మరే దానికి లేదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. అందరు ఓటు హక్కును వినియోగించక పోవడంతో అస్మార్డులు చట్టసభలకు వెళుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆందోళన వ్యక్తం చేశారు. దయచేసి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అక్బర్ కోరారు.



# వైన్స్, బార్లు తెరిస్తే కఠిన చర్యలు



- సరూర్‌నగర్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ జి.శ్రీనివాసరావు
- షాప్‌లకు సీల్ వేసిన ఎక్సైజ్ అధికారులు

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 29 (మనం న్యూస్) :** తెలంగాణ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి మేరకు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ డేవిడ్ రవికాంత్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఏ.చంద్రయ్య సూచనల మేరకు సరూర్నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ టి.రవీందర్రావు నేతృత్వంలో సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు , సిబ్బంది సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అన్ని వైన్స్ షాపులు బార్లు, కల్లు దుకాణాలకు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకల్లా సీల్ వేయడం జరిగిందని సరూర్నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైన్స్ షాపులు, బార్లు కల్లు దుకాణాలు 30వ తారీకు పోలింగ్ అయిపోయిన తర్వాత తెరవబడతాయని తెలిపారు. డ్రైడే కాలంలో నిబంధనలని ఎవరైనా ఉల్లంఘించినచో చట్ట ప్రకారం కఠినంగా శిక్షించబడతారని తెలిపారు. దుకాణదార యజమానులు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు ముజాహిద్, ఎండి ఇబ్రహీం పాష, సమజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాప్రాలో కొనసాగుతున్న కబ్జాల పర్వం



- యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు
- పత్తా లేని రెవిన్యూ సిబ్బంది
- రెచ్చిపోతున్న భూకబ్జాదారులు
- పరోక్షంగా సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 29 (మనం న్యూస్) :** 18 ఏళ్ల వయసు నిండి ఫోటో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొవాలి అని తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి అన్నారు. బుధవారము చైతన్యపురిలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో గురువారం నాడు జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును సద్విని యోగం చేసుకోకుంటే ఐదేళ్ల నరకప్రాయంగా ఉంటుంద న్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత ఆలోచించి అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని కోరారు. యువతతోనే రాజకీయాల్లో మార్పు వస్తుందని అన్నారు. సమర్థులను గెలిపి స్తేనే అభివృద్ధి సంక్షేమం ,కొనసాగుతుందన్నారు. ప్రలోభా లకు లొంగకుండా ఓటును స్వచ్ఛందంగా వేయాలని సూచించారు.

## కాంగ్రెస్ గూటికి వేణు నాయుడు



**మల్కాజిగిరి, నవంబర్ 29 (మనం న్యూస్) :** మల్కాజిగిరి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణునాయుడు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో పార్టీ నాయకులు వ్యవహారించిన తీరుపట్ల విరక్తి చెందిన వేణునాయుడు మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాతో మైనంపల్లి హన్మ ంతరావు స్వాగతం పలికారు. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారనీ, కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం నెలకొందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతుగా పనిచేస్తానని వేణునాయుడు తెలిపారు.






## ఎన్నికలకు పకడ్బందీ బందోబస్తు

- 23 రూట్లలో అధికారుల నియామకం
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ
- జిల్లా ఆడిషనల్ ఎస్పీ మురళీధర్
- ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు



**వికారాబాద్, నవంబర్ 29 మనం ప్రతినిధి :** తాండూరు నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేందుకు పక డ్బందీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీ ధర్ అన్నారు. బుధవారం డిస్ట్రీబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు పోలింగ్ నేపథ్యంలో ఎలాంటి ఆవాం చనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడిం చారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సుమారు 400ల మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏఎస్పీ, డీఎస్పీలతో పాటు మొత్తం 23 రూట్లలోని పోలీసు అధికారులు, మొబైల్ బృందాలను నియమించడం జరిగిందన్నారు. ఆర్డీవో ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ 269 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ, 056 తాండూర్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఆకాష్, ఐఏఎస్, 056, తాండూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాస రావు తాండూరు నియోజకవర్గ పరిధిలోని 269 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం యంత్రాలు, ఎన్నికల సామాగ్రితో సంబంధిత సిబ్బంది 37 బస్సులు, 20 మినీ బస్సుల ద్వారా వెళ్లడం జరిగింది. బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంల వరకు పోలింగ్ నిర్వహించబడును. పౌరులందరూ 100% ఓటు వేయగలరు. మైక్రో అబ్జర్వర్లు (సూక్ష్మ పరిశీలకులు) అందరూ సంబంధిత సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తుంటారు. వారందరికీ సాధారణ పరిశీలకులు ఆకాశ ఐఏఎస్ తగు సూచనలు జారీ చేయడం జరిగింది.

### పోలింగ్ ముగిసే వరకు144 సెక్షన్ విధింపు:

ఎన్నికల నేపథ్యంలో తాండూర్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 144 సెక్షన్ విధించడం జరిగింది. పోలీస్ సిబ్బందికి తగు మార్గదర్శ కాలు జారీ చేయడం జరిగింది. కావున బుధవారం రోజున ఎవరు ప్రచారం చేయకూడదు. ఎన్నికల నిబంధనలు మీరి, ఎవరైనా ప్రచారం చేసినా, ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన పౌరులందరూ సి- విజిల్ ఆఫ్ ద్వార ఫిర్యాదు చేసిన ఎడల వంద నిమిషాల లోపు మా ఎన్నికల సిబ్బంది అక్కడికి చేరి సమస్య పరిష్కరించబడును. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవడానికి అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు, తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్, రూరల్ సీఐ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

# కాప్రాలో కొనసాగుతున్న కబ్జాల పర్వం






**ఉప్పల్, నవంబర్ 29 (మనం న్యూస్) :** ఎన్నికల విధుల్లో అధికారులు ఉంటారనీ, పక్క ప్లాన్ తోనే భూ కబ్జాదారులు చక్రం తిప్పుతున్నారు. ప్రభుత్వ స్థలంలో దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే అధికారులే కరువైయ్యారు. అయితే పథకం ప్రకారమే ఇక్కడి ప్రభుత్వ స్థలానికి ఎసరు పెట్టేందుకు కబ్జాదారులు పక్క వ్యూహంతో వ్యవహరిస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్లితో కాప్రా మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 199లోని ప్రభుత్వ భూమిలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొసాగుతున్నాయి. ఇటీవలే రెండు గధులు నిర్మిస్తే అధికారులు కూల్చివేశారు. అయితే కబ్జాదారులు ఎన్నికల వేళ అదను చూసుకుని పక్కాగా దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. జమ్మి గడ్డ స్మశాన వాటిక సమీపంలోని ప్రభుత్వ భూమి అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. గతంలో గుట్టుగా రాత్రి వేళలో చేపట్టే నిర్మాణాలు నేడు దర్జాగా పగటి వేళల్లోనే యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. రెండు రోజుల్లోనే విచ్చలవిడిగా పదుల సంఖ్యలో నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పత్తాలేకుండా పోయారు. అప్పుడే నిర్మాణాలు చేపట్టడం వెంటనే గదులకు సున్నాలు, రంగులు వేయటం, నివాసాలు ఏర్పాటు చేసుకోవటం ఇదంతా చకచకా జరిగిపోతునే ఉన్నాయి. ఇంత జరుగు తున్నా అధికారులు ఇటువైపు చూడకపోవటం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ఇటు అధికారులు, అటు స్థానిక ప్రజాప్రతి నిధుల కన్నుసన్నల్లోనే కొనసాగుతున్నాయనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఒకటి, రెండు గధుల నిర్మాణాలు చేపడితేనే సహించని అధికారులు ఏకంగా పదుల సంఖ్యల్లో అక్రమ నిర్మాణాలు పూర్తి చేసుకుని, మరిన్ని నిర్మాణాల పనులు శరవేగంగా కొనసాగిస్తూ అధికారులకే కబ్జాదారులు సవాల్ విసు రుతున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు వ్యవహరిస్తోన్న తీరు, కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారనే విమర్శలకు మరింత బలాన్ని సమకూర్చుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


